కలెక్టర్ వారి కార్యాలయము,
విశాఖపట్నం జిల్లా.

## పత్రికా ప్రకటన

విశాఖపట్నం జిల్లాలో ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీ ల పరిధిలో మీసేవ కేంద్రములు నిర్వహించుటకు గాను మీసేవ నిర్వాహకుల నియామకము కొరకు అర్హులైన నిరుద్యోగ అభ్యర్ధుల నుండి తేది: 01.03.2018 నుండి 15.03.2018 వరకు జిల్లా వెబ్‌సైట్ www.visakhapatnam.nic.in ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి.

**మీసేవ దరఖాస్తుదారునకు కావలసిన అర్హతలు:**

1. ఏదైనా డిగ్రీ (B.A / B.Com / B.Pharmcy / B.Z.C / B.Sc Science / B.Sc Computers / B.C.A / B.Tech) ఉత్తీర్ణులై వుండవలెను.
2. సదరు గ్రామ పంచాయతీ నివాసి అయి వుండాలి.
3. కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి వుండాలి మరియు కనీసం M.S Office తెలిసి వుండాలి. Internet వాడుకలో పరిజ్ఞానం కలిగి వుండాలి.
4. ఎంపిక ప్రతిభ మరియు విద్యార్హత ఆధారముగా నిర్ణయింపబడును.
5. ఎంపికైన అభ్యర్ధి స్వయముగా మీసేవ కేంద్రం నిర్వహించ వలెను.

➢ **దరఖాస్తు దారులు దరఖాస్తుతో పాటుగా ఈ క్రింది పత్రములను జత చేయవలెను.**

(i) విద్యార్హత ధృవపత్రం. (డిగ్రీ సర్టిఫికేట్)
(ii) వయసు తెలియ చేసే ధృవపత్రం (పదవ తరగతి మార్కులజాబితా).
(iii) నివాస ధ్రువపత్రం (రేషన్ కార్డు లేక ఓటర్ ఐ.డి కార్డు).
(iv) ఆధార్ కార్డు.
(v) పాస్‌పోర్ట్ సైజు ఫోటో.
(vi) డి.డి కాపీ (రూ.150/-). (in favor of "The Convener, DeGS", Visakhapatnam).

➢ పైన నిర్దేశించిన అర్హతలు, మరియు ప్రాధాన్యతలకు సంభందించిన ధృవీకరణ పత్రములు జతపరచబడని యెడల సదరు దరఖాస్తు మీసేవ కేంద్రం మంజూరుకొరకు పరిశీలించబడవు.

- దరఖాస్తు దారులు ఇది వరలో మీసేవ, మీకోసం, ప్రజావాణి మరియు కలెక్టర్ కార్యాలయమునకు నేరుగా సమర్పించిన అభ్యర్థులు కూడా తప్పని సరిగా ఆన్‌లైన్ ద్వారా పైన పేర్కొన్న వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకొనవలెను.

- అర్హులైన అభ్యర్థులకు వారి ఒరిజినల్ ధ్రువపత్రములు పరిశీలించుటకు నియామకపు అధికారి సూచించిన ప్రదేశం మరియు తేదీలలో హాజరు అగుటకు గాను మా యొక్క కార్యాలయం నుండి కాల్ లెటర్స్ జారీచేయబడును. అభ్యర్థుల ఎంపిక ప్రతిభ మరియు విద్యార్హత ఆదారముగా నిర్ణయించబడును. ఈ విషయములో నియామకపు అధికారిదే తుది నిర్ణయం.

(గ్రామ పంచాయతీ లలో ఎక్కడ నూతన మీసేవ కేంద్రం మంజూరుకు అవకాశం కలదో సదరు సమాచారం www.visakhapatnam.nic.in అనే వెబ్ సైట్ నందు పొందుపరచబడినవి)

Sd/- జి.స్రిజన
జిల్లా సంయుక్త కలెక్టర్
విశాఖపట్నం.

// అసలకు నఖలు //

28/2/18

స్పెషల్ డిప్యూటీ కలక్టరు,
(ఆ. ఆర్. ఆర్. సి.) కలక్టరేట్,
విశాఖపట్నం